శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ముసునూరు రోడ్డులో వరద నీరు మళ్లించిన ఎమ్మెల్యే



**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** కావలి జాతీయ రహదారిపై ముసునీరు రోడ్డు నీటి మయమైంది. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదివారం హుటాహుటిన అధికారులతో సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. అప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించి జెసిబితో రోడ్డుపై నిలిచి వున్న నీటిని పక్కకు మళ్లించారు. దీంతో వాహానాల రాకపోకలు సుగమమయ్యాయి. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి,డిఇ శ్రీనివాసులు, శ్రీశైలం బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ఇబ్బందుల్లో రైతన్నలు



**కోవూరు, నవంబరు12 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రాంతాల్లో రైతులు నాట్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండడంతో నాట్లు వేసిన పలు పొలాలు పూర్తిగా నీటితో మునిగిపోయాయి. ఇప్పటికే వ్యవసాయ చేయాలంటే సాగుఖర్చు తడిసి మోపెడవుతుండడంతో రైతన్నలు ఆందోళనలో ఉన్నారు. నాట్లు మునిగిన విషయమై మం డల వ్యవసాయాధికారిణి ఇందిరావతిని వివరణ కోరగా.. వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాత నీరు తీసివేసి కార్బన్‌డిజమ్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేసు కోవాలని సూచించారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం



**వెంకటాచలం నవంబర్ 13 ప్రభాతవార్త** పేదల ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు 5.కోట్ల భగవాన్ వెంకయ్యస్వామి ట్రస్ట్ నూతనంగా నిర్మించిన వైద్యశాలను మంత్రికాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఈవో ,కమిటి సభ్యులతో కలిసి ఆదివారం ప్రారంబించారు. గోలగమూడిలో కార్తిక మాసం సందర్భంగా వనబోజన కార్యక్రములో మంత్రి పాల్గోన్నారు.అనంతరం అయన మాట్లడుతూ ఆద్యాత్మిక భావనతోపాటు,సేవా దృకృవదంతో విద్య వైద్యానికి పేద్దపీఠ వేస్తూ భగవాన్ వెంకయ్య స్వామి ట్రస్ట్ ఆద్వర్యంలో అనేక సేవా కార్యక్రములో అందించడం అబీనందనీమన్నారు.ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం మానవసేవ మాదవ సేవగా భావించి ఆలయ అభివృద్ధి కృషి చేస్తున్న ఈవో బాలసుబ్రహ్మణ్యంను ప్రత్యేకంగా అబీనందించారు.అలయ సమీపంలో చుట్టు ప్రక్కల గ్రామాలు ప్రజలు వైద్యానికి ఒక్క రూపాయి కూడ ఖర్చు లేకుండా పూర్తిగా ఉచితంగా అత్యాదునిక వసతులతో వైద్య సేవలు పోందాలనే లక్ష్యంతో ఈ వైద్యశాలను ఏర్పాటుచేసినట్లు మంత్రి తెలిపారు.ఈ వైద్యశాలలో ఆయర్వేదం, హోమియోపతి, అల్లోపతి,ఫిజియోదేరపి, కృత్రిమ,ఆవయవాలు,ఏర్పాటు అన్ని రకాలు వైద్య సేవలు ఉచితంగా అందజేయనట్లు తెలిపారు.ముఖ్యంగా పక్షవానికి గురైన వారికి మేరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకోని కనీసం పనులు చేసుకునేలా వైద్య సేవలు అందించడం ప్రదాన ఉద్దేశంగా అసుపత్రి అత్యాదునికి సౌకర్యాలతో నిర్మించారన్నారు.భగవాన్ వెంకయ్య స్వామి ట్రస్ట్ ఆద్వర్యంలో త్వరలో జూనియర్ కళశాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని స్దలం సంబందించిన ప్రభుత్వానికి నివేదక కూడ పంపినట్లు మంత్రి తెలిపారు. వెంకయ్య స్వామి అలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.కార్తీక వనబోజనాలను మంత్రి స్వయంగా భక్తులకు వడ్డించి భక్తులతో కలిసి బోజనం చేశారు.వెంకయ్య స్వామి అలయంలో మంత్రి పూజలు నిర్వహించారు.మంత్రి కాకాణిని ఈవో బాలసుబ్రహ్మణ్యం శాలువతో సన్మాంచి,తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రములో నాయకులు కొదూరు ప్రదీఫ్ కూమర్ రెడ్డి జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకట శేషయ్య, విజయకూమర్‌రెడ్డి,తదితరులు పాల్గోన్నారు

**ప్రతి ఒక్కరి సంక్షేమా పదకాలు మంత్రి కాకాణి**

మండల పరిదిలో కంటేపల్లిలో గ్రామంలో గడప గడపకు కార్యక్రములో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.జోరు వానలో కూడ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లీ ప్రజలను పలకరించి సమస్యలను అడిగి తెలుచుకోని వెంటనే సమస్యలను పరిష్కరించాలని అదికారులను అదేశించారు.సర్పంచ్,ఎంపీటి సభ్యులు నాయకులు వెంకటేశ్వర్లు కిరణ్ రమేష్,శ్రావణ్ తదితరులు పాల్గోన్నారు.

## ఓవెల్-14 పాఠశాల గుర్తింపు రద్దు

**నెల్లూరు,నవంబరు 13 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక డైకస్‌రోడ్డు, విజలక్ష్మీనగర్‌లోని ఓవెల్-14 పాఠశాల గుర్తింపును రద్దుచేయటం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్ధినిపై లైంకిగదాడి అంశంలో ప్రాధమిక విచారణలో అందిన సమాచారం మేరకు పాఠశాల నిర్లక్యం వల్లనే దాడి జరిగిందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని పాఠశాల గుర్తింపును రద్దచేయటం జరిగిందన్నారు. తదుపరి విచారణ అనంతరం నివేదికలను ఉన్నతాధికారులకు పంపించటం జరుగుతుందన్నారు.ప్రస్తుతం ఆపాఠశాల్లో చదువుతున్నవిద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల నిర్ణయం మేరకు ఇతర పాఠశాలలకు బదిలీ చేయనున్నామన్నారు.

**నేడు తల్లిదండ్రుల సమావేశం:** ఓవెల్-14 పాఠశాలలోజరిగిన మైనర్‌బాలికపై లైంగిక దాడి అంశంలో పాఠశాల గుర్తింపును రద్దుచేయటంతో ఆ పాఠశాలలో చదివే ఇతర విద్యార్థుల తల్లిదండ్రులతో నేడు 10గంటలకు జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశం నిర్వహించనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చే నివేదికలను తాము ఉన్నతాధికారులకు పంపిచనున్నామని ఆయన తెలిపారు. అలాగే పాఠశాల అనుమతులు రద్దుచేసిన సందర్భంలో కేవలం విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే సమావేశానికి హాజరు కావాలని మండల విద్యాశాఖ అధికారి తిరుపాలు తెలిపారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 13, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులను, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ డి.హరిత ఆదేశించారు. భారీ వర్షాలకు నగరంలోని మాగుంట లేఅవుట్, వనంతోపు, ఇస్కాన్ టెంపుల్ తదితర ప్రాంతల్లో ప్రధాన డ్రైను మార్గాలు, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలు, అండర్‌బ్రిడ్జిల పరిస్థితిని అధికారులతో కలిసి కమిషనర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో కార్పొరేషన్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితుల నుంచి సమాచారం తెలుసుకుంటున్నామని తెలిపారు. వర్షాల నేపథ్యంలో సమస్యలు కలిగిన వారు 18004251113, 0861 2301541 నెంబర్లకు సమాచారం అందించి నగరపాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని కమిషనర్ సూచించారు. రహదారులు, రోడ్లు, అండర్ బ్రిడ్జి ప్రాంతాల్లో వర్షపునీరు నిలవకుండా ఎప్పటికప్పుడు మోటార్ల ద్వారా తోడివేస్తున్నామని తెలిపారు. ము ఖ్యంగా పాదచారులు, వాహన చోదకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన ప్రాంతాల్లో అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వాతా వరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు భారీ వృక్షాలు, హోర్డింగులు సమీపంలో నిలవడం, వాహనాలు పార్క్ చేయడం, విద్యుత్ స్తంభాలను చేతితో తాకడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉం డాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు, ఇండోర్, ఔట్‌డోర్ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు అందరి కీ సెలవులు రద్దు చేస్తున్నామని, ఆదేశాలు అందిన వెంటనే సేవలు అందించేందుకు సంసిద్ధంగా ఉం డాలనిసూచించారు.భారీ వర్షాలకు వరద నీరు పెరు గుతున్న లోతటున్ట ప్రాంతాల ప్రజలు కార్పొరేషన్ సూచించిన టోల్‌ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించి పునరావాసం పొందాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలోని పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశాలు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 13, ప్రభాతవార్త:** జిల్లావ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అంతా ప్రజలకు అన్ని విధాలా సహాయక చర్యలు చేపడుతూ వారికి అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఆదివారం వచ్చిన ఆదేశాల ప్రకారం ముమ్మరంగా కొండాపురం, చేజర్ల, విడవలూరు, దిశా,రాపూరు, కొండాపురం ట్రాఫిక్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ చేస్తున్నారన్నారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రెవెన్యూ, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 247 అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలింపు, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసు కోవాలన్నారు. బుచ్చి, గుడ్లూరు, కందుకూరు, నవాబుపేట, సంతపేట, కావలి రూరల్, కోవూరు, పొదలకూరు, కలువాయి, రాపూరు, వింజమూరు, అనంతసాగరం ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. గాలుల కారణంగా ప్రజలకు, ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలగకుండా చూడాలని పేర్కొన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో సహాయక చర్యల కొరకు పోలీసు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.అల్పపీడనం వలన ఏమైనా ఘటనలు తలెత్తినా,అత్య వరసరపరిస్థితివచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు,వెంటనే డయల్100 లేదా పోలీసు కంట్రోల్ 9440796383 కు సమాచారం తెలిపితే సహాయ చర్యలు చేయడానికి నెల్లూరు జిల్లా పోలీసు యంత్రాంగం 247 అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఓవెల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలి



**నెల్లూరు,నవంబరు 13 ప్రభాతవార్త-విద్య** మైనర్‌బాలకపై అత్యాచార దాడికి సంభందించి నిర ్లక్యంగా వ్యవహరించిన ఓవెల్-14 పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుచేయ్యాలని డిమాండ్‌చేస్తూ ఏపీ విద్యార్థి జేఏసీ నాయకులు ఆదివారం నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్ వద్ద రాస్తారోక్కో నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.ఆదిత్యసాయి మాట్లాడుతు మైనర్‌బాలికపై పాఠశాలలోనే లైంగిక దాడికి పాల్పడటం దారుణమన్నారు. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు గతంలోనే ఆ పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం కి పిర్యాధుచేసినా స్పందించకపోవటం సిగ్గుచేటని వెంటనే ఆయా ప్రిన్సిపాల్, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయ్యాలని కోరారు. పాఠశాల గుర్తింపు రద్దుచేసి విద్యార్థులకు ఇతర పాఠశాలల్లో చదువుకునే అవకాం కల్పించాలని కోరారు. భవిష్యత్‌లో ఇటువంటి ఉదంతాలు జరుగకుండా ఉండేందుకు చిన్నారులకు ఆయా అంశాలను అవగాహన కల్పించేందుకు సదసు ్సలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంమలో బిసిఎస్‌ఎఫ్‌రాష్ట్ర కన్వీనర్ ఉల్లిపాయల మురళీకృష్ణ, శ్రీకాంత్, వెంకేటష్, కిషోర్, శివ,జాన్‌బెన్నీ, సుహేబ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్టు



**పొదలకూరు నవంబర్ 13 ప్రభాతవార్త** హత్యాయత్నం కేసులో పొదలకూరు పట్టణంలో ఇద్దరు యువకులను ఆదివారం అరెస్టు చేశారు. స్దానిక సర్కిల్ కార్యలయంలో సిఐ సంగమేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ నెల 11 వ తేదిన పంచాయితీ బస్టాండ్‌లో కాకతీయ కాలేజిలో డిగ్రీ పూర్తి చేసి పిజి చదివేందుకు సిద్దంగా ఉన్న మర్రిపల్లి గ్రామానికి చెందిన రఘ అనే యువకుడుపై అక్కరపాక శివ,పందిటి తేజా అనే యువకులు పాత కక్షలు మనస్సులో పెట్టుకొని కక్ష కట్టి పదునైన కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాలుపడ్డారని సిఐ తెలిపారు.ఈమేరకు ఫిర్యాదు అందడంతో స్దానిక పోలీసులు వెంటనే స్పందించారని చెప్పారు.దాడికి గురైన వ్యక్తి పొంచివున్న ప్రమాదాన్ని ఇంట్లో తెలియజేసి వారి తల్లిదండ్రులతో పోలీసుల్ని ఆశ్రయించారని దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దాడికి పాలుపడిన ఇద్దర్ని సంగం రోడ్డు కూడలి ప్రాంతంలో పట్టుకున్నామని తెలిపారు.ఈ మేరకు నిందితుల్ని గూడూరు కోర్టులో హాజరు పరచనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా సిఐ యువత గురించి మాట్లాడుతు చెడు వ్యసనాలకు బానిసై యువకులలో కొంతమంది తప్పుదోవ పడుతున్నారని ఇది వారికి మంచి పద్దతి కాదని పోలీసు కేసులలో రికార్డులకు వెక్కి జీవింతంలో నిందితులుగా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఇటువంటి వారిని పట్టణంలో కొన్ని విద్యాసంఘల నాయకులు ప్రోత్సహించడం వారికి సహకరించడం విషయం మా దృష్టికి వచ్చిందని అన్నారు.ఇటువంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సంఘమేశ్వరరావు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎస్ఐ ఖరిముల్లా ఉన్నారు.

# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే



**ఆత్మకూరు,నవంబర్13,ప్రభాతవార్త:** సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అప్పారావుపాళెంలో నిర్మించిన నూతన సచివాలయ భవాన్ని జడ్పీ చైర్మెన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు కలిసి ప్రారంభించారు. తొలుత గ్రామానికి వచ్చిన జడ్పీ చైర్మెన్ అరుణమ్మకు, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలను వైసిపి నాయకులు , ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు పూలవర్షం కురిస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో సంక్షేమ పాలనను అందించేందుకు ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయతీల్లోని సచివాలయ వ్యవస్థ కోసం దాతలు స్థలాన్ని అందచేయడం అభినందనీయమన్నారు. గ్రామానికి అవసరమైన ప్రభుత్వ సముదాయాలన్ని ఒకే చోట ఉండడం వలన ప్రజలు తమ పనుల కోసం మరెక్కడా తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసుకునేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకు లతో పాటు ప్రజలు తమ పూర్తి సహకారం అందిస్తేనే మోడల్ పంచాయతీలుగా రూపొందుతాయన్నారు. దాంతో పంచాయితీలు అభివృద్ధి చెందడమే కాక ప్రజలంతా సమస్యలు లేకుండా ఉంటారని సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు ప్రసన్నలక్ష్మి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, వైసిపినాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం





**నెల్లూరురూరల్, నవంబరు13 ప్రభాతవార్త** విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటి నిర్వహణలో నగరంలోని విఆర్ కళాశాల మైదానంలో ఆదివారం కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. రాజ్యసభసభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, టిటిడి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ప్రత్యేక శ్రద్దతో ఈదీపోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీపోత్సవ మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం విశేష రుద్రహోమం, 501 దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.



మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఉత్తర భారత టిటిడి సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంపతుల పర్యవేక్షణలో కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో దీపోత్సవ కార క్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీశక్తి పీఠాధీశ్వరి మాతాశ్రీ రమ్యానందభారతీస్వామి భక్తు లకు అనుగ్రహభాషణం చేశారు. అనంతరం శివ పా ర్వతుల శా ంతి కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వ హించారు. నిర్విఘ్నంగా సాగిన కళ్యాణోత్సవంతో దీపోత్సవం ముగిసింది. నెల్లూరు సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, ఆత్మకూరు ఎమ్మెల్యే మేక పాటి విక్రమ్‌రెడ్డి, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తదితర ప్రముఖులు దీపోత్సవంలో పాల్గొని విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి భగవం తుని కృపకు పాత్రులయ్యారు. లక్ష దీపోత్సవ కమి టి సభ్యులు కంజర్ల భాస్కరశర్మ, మద్దిన విశ్వనాథ్, అమంచర్ల వెంకటప్రభాకరశర్మ, సునిల్‌కుమార్, విజయసారది, తిరుపాల్‌రెడ్డి, పవన్‌స్వామి తదితరులు ఉత్సవ

## కార్తికమాసం శివకేశవులకు ప్రీతికరం



**కలువాయి నవంబర్ 13 ప్రభాతవార్త** కార్తికమాసం శివకేశవులు ఇరువురికి ఎంతో ప్రీతికరమాసమని వేదపండితులు పిడిగు నాగసాయి శర్మ తెలిపారు.కలువాయిలో ఆరుద్రనక్షత్రం పురస్కరించుకొని శ్రీరాజ రాజేశ్వరీ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయం నందు కలువాయి శివభక్త మండలి బృందం ఆద్వర్యంలో ఆలయ ఆర్చకులు నరసింహరావు సహకారంతో శివకేశవలకు బిల్వపత్రాలు,తులసిదళాలతో 108 మంది దంపతులు పాల్గోని సామూహిక పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.కార్తికమాసం శివకేశవులిరువురికి ఎంతో విశిష్టమాసం ఈశ్వరునికి ఎంతో ప్రీతికరమైన మాసం కనుక విశేషంగా అర్చిస్తారని వేదపండితులు తెలిపారు.అదేవిధంగా విష్ణుమూర్తికి కూడా కార్తిక దామోదరుడుగా పూజిస్తారని అన్నారు. " నా " కార్తిక "సమో " మాశం కార్తి క మాసంకి సమానమైనటువంటి మాసం మరొకటి లేదని ఈశ్వరుని జన్మమాసం అయినటువంటి ఆరుధ్రనక్షత్రం రోజు ఎవ్వరైతే బిల్వపత్రాలతో స్వామి వారిని పూజిస్తారో సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని పండితులు తెలిపారు. ముందుగా గణపతిపూజ అనంతరం శివునికి రుద్రాభిషేకం బిల్వదళాలు భస మ్రంతో సహ స్రనామార్చన ,విష్ణుమూర్తికి తులసిదళాలతో సహస్రనామార్చన నిర్వహించారు.శివశంకర నామసంకీర్తనం గోవిందనామ సంకీర్తన నిర్వహించారు.శివ గోవింద నామ సంకీర్తన ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది.నీరజానం అనంతరం ప్రసాద వితరణ జరపగా మద్యహ్నాం పెద్దఎత్తున అన్న ప్రసాదం పంపిణి చేశారు.గత పది సంవత్సరాల నుండి శివభక్త మండలి ఆద్వర్యంలో శివరాత్రికి కార్తికమాసంలో విశేషపూజలు నిర్వహిస్తున్నారు.జోరువర్షం సైతం లెక్క చేయకుండా భక్తులు పూజలు పాల్గోనడం గమనార్హం.

## కలువాయిలో జగనన్న ఇళ్లు పేదలందరికి కనీళ్లు



**కలువాయి నవంబర్ 13 ప్రభాతవార్త** కలువాయిలో జగనన్న ఇళ్ళు పేదలందరికి కన్నీళ్ళు కార్యక్రమాన్ని జనసేన ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు పాల్గోని ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలలో కీలక అంశమైన పేదలందరికి సొంత ఇల్లు అందిస్తామని వాగ్దానాం చేశారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు నడుస్తున్నా కలువాయి మండలంలో ఇప్పటికి ఒక్కఇల్లు కూడా లబ్దిదారులకు పూర్తిగా అందించకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అద్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి ఆమోదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.అనంతరం కలువాయిలో నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్న లేవుట్‌లను పరిశీలించి జగనన్న ఇళ్ళు పేదలందరికి కన్నీళ్లు అని నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ మండలాద్యక్షులు పెరంకొండ మనోహార్ జిల్లా సంయుక్త కార్యదర్శి చాముండి రాధమ్మ,వెంకటగిరి బిసి నాయకులు శేఖర్ బిసా,బత్తిన లక్ష్మీకాంత్,కాపుసేన అద క్షులు మండల జనసేన నాయకులు,గణేష్ ,వెంకటేష్,రాము,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వాగుల్ని చెరవుల్ని పరిశీలించిన ఎస్ఐ ఖరిముల్లా



**పొదలకూరు నవంబర్ 13 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో పొదలకూరు మండలంలోవిస్తారంగా కురుస్తున వర్షాలకు చెరువలలో వాగులలో నీరు ప్రవేశిస్తుండడంతో పొంగిపొర్లే ప్రమాదం పొంచి ఉండడం వల్ల పరివాహప్రాంత ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు ఆయా ప్రాంతాల చెరువు వాగులనుఎస్ఐ ఖరిముల్లా ఆదివారం పరిశీలించారు. ప్రమాదం పొంచి వున్న ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని నియమించారు. ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు ఆయన గ్రామ నాయకులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతు నదిపరివాహ ప్రాంతాలలో కూడా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రమాదం పొంచి వుందని సూరాయపాళెం వంటి ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్వధికంగా కురుస్తున్న వర్షాలతో ప్రస్తుతం ఆలుతుర్తి గ్రామం వద్ద తిప్పవాగు పొంగేందుకు సిద్దంగా ఉందని అలాగే నావురుపల్లి వద్ద ఉన్న చెరువు పొంగిపోర్లేందుకు సిద్దంగా ఉందని ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.నిరవధికంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా తక్షణం పోలీసులకు సమాచారం అందచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే ఆయా ప్రాంతాలలో రెవిన్యూ మహిళా పోలీసులు స్దానిక నాయకులు సమన్వయంతో ఎప్పటికప్పుడు వర్షాభావాన్ని అంచనా తెలుసుకుంటు అప్రమత్తంగా ఉన్నామని ఏ సమస్య తలెత్తినా పోలీసులకు సమాచారం ఇవ్వాలంటు ఆయన తెలిపారు.

## విడవలూరులో గ్రందాలయ వారోత్సవేడుకలు

విడవలూరు నవంబర్ 13 ప్రభాతవార్త మండల కేంద్రమైన విడవలూరు గ్రంధాలయ శాఖ నందు నవంబర్ 14 సోమవారం నుండి 20 వతేది వరకు 54 జాతీయ గ్రంధాలయ వారోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు లైబ్రరియన్ ఎ .నిరూపా తెలిపారు.గ్రంధాలయం నందు పాఠశాలలోని విద్యార్ధిని విద్యార్ధులకు పోటీలు నిర్వహించ బడతాయని ఆసక్తి కలిగిన విద్యార్ధిని,విద్యార్ధులను ప్రోత్సహించి ఈ పోటీలలో పాల్గోనే విధంగా చేయాలని అన్నారు.పోటీలలో గెలుపొందిన వారికి గ్రంధాలయం నందు అధికారుల చేతుల మీదుగా బహుమతులు,సర్టిపికేట్లు అందజేయబడతాయని తెలిపారు.14 వతేది బాలల దినోత్సవ ం,15 పుస్తకప్రదర్శన మాదద్రవ్యాలపై అవగాహన, 16 గ్రంధాలయ ఉద్యమంలో పాల్గోన్న ప్రముఖులను స్మరించుట, 17 కవిసమ్మేళనాలు,సెమినార్లు రచయితల సందేశాలు, 18 చిత్రలేఖనం,వ్యాసరచన,క్విజ్ క్రీడల పోటీలు,19 వ తేది దిశాచట్టం మరియు మహిళా సాధికారికతపై చర్చ,20 వ తేది డిజిటల్ గ్రందాలయాలపై అవగాహన ముగింపు వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కందుకూరు-అరుణాచలం బస్సు సౌకర్యం



**వలేటివారిపాలెం నవంబరు 13, ప్రభాతవార్త** భక్తుల కోరిక మేరకు డిశంబరు 6న నిర్వహించు అరుణాచల మహాదీపం సందర్భంగా కందుకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో వారు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటుచేశారు.అరుణాచలం జ్యోతి దర్శనమునకు తదుపరి గిరి ప్రదర్శనకు వెళ్లు భక్తులు ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ కె.పెద్దన్నశెట్టి తెలిపారు.ఇందుకోసం ముందుస్తు రిజర్వేషన్ సౌకర్యం కలదని ఆయన అన్నారు. పూర్తి వివరాలకు 7382889870అను పోన్ నంబర్‌ను స ంప్రదించాల్సిందిగా మేనేజర్ సూచించారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా వుండాలి



**కావలి రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కావలి మండలంలోని ప్రజలు అప్రమత్తంగా వుండాలని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ తెలిపారు. ఆదివారం కావలి రూరల్ ఎస్ఐలు వెంకట్రావు, వీరేంద్రబాబులతో కలిసి ఆయన మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పలు వాగులు, వంకలను పరిశీలించారు. ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నుండి మన్నంగిదిన్నె వద్ద వున్న చప్టాపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. ఈ మార్గం గుండా ప్రయాణించవద్దన్నారు. ఈ మార్గంలో ఎన్నో గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. వీరంతా బిట్రగుంట నుంచి జువ్వలదిన్నె గ్రామాల మీదుగా వెళ్లాలన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతుంటే 100కు కానీ దిశకు కానీ తెలియజేయాలన్నారు. జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాలతో వర్షం తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామన్నారు.

## పలు గ్రామాలకు ఆగిన రాకపోకలు



**గుడ్లూరు, నవంబరు 13, ప్రభాతవార్త** మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. ముఖ్యంగా మండలకేంద్రమైన గుడ్లూరు, తెట్టు, కావలి ప్రాంతా నుంచి వచ్చే వాహనాలు చేమిర్దిపాడు రాళ్ల వాగు వద్దే నిలిచిపోయాయి. చేమిర్ధిపాడు చెక్కు డ్యాం వద్ద భారీగా నీరు నిలవడంతో రాళ్ల వాగు వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. అంతే కాకుండా మండలానికి తీర ప్రాంతమైన కర్లపాలెం వద్ద కూడా ఈ పరిస్థితి నెలకొంది. కెనాల్ మీద నిర్మించిన కొద్దిపాటి బ్రిడ్జి పైన బకింగ్ కెనాల్ నీరు మూడు అడుగులు ఎత్తున ప్రవహించడం తీర ప్రాంతంలో ఉండే మత్స్యకారులు ఆ గ్రామాలకే పరిమితం కావాల్సి వచ్చింది. గుడ్లూరు సీఐ సుబ్బారావు, ఎస్సై ప్రసాద్‌రెడ్డి ప్రజలను అప్రమత్తం చేసి తగు జాగ్రత్తలు చేపట్టారు. ముఖ్యంగా బసిరెడ్డిపాలెం, కర్లపాలెం, బండివారిపాలెం ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేశారు. తన సిబ్బందితో కలసి ఆ గ్రామాలకు వెళ్ళి గుడ్లూరు పరిసర ప్రాంతాల్లో వాగులు నిండి పొర్లుతున్నాయని, ఈ నీటి ప్రవాహం ప్రమాదాలు కారణాలు అవుతాయని గ్రామాల్లోని వాగులు, వంకల వద్దకు ఎవరు వెళ్ళవద్దని వారు ప్రజలకు అవగాహన కల్పించారు. రాళ్ళవాగు నీటి ప్రవాహంలో ఎవరు దిగకుండా ప్రవాహం వద్ద తన సిబ్బందితో కలసి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గుడ్లూరు సీఐ సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలు వర్ష ప్రభావానికి నిండి ఉన్న చెరువులు, గుంటలు, వాగులు, వంకలు వద్దకు ఎవరు పోవద్దని, ప్రాణహానీ ఉందని ఆయన తెలిపారు.

## భారీ వర్షాలకు చెరువులను తలపిస్తున్న పంట పొలాలు





**కావలి రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కావలి మండలంలోని పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లు జలమయమై రాకపోకలు స్తంభించాయి. పంట పొలాలలో నీరు చేరి నారుమళ్లు దెబ్బ తిన్నాయి. మండలంలోని ఆముదాలదిన్నె, తాళ్ళపాళెం, మన్నంగిదిన్నె పంచాయతీలలో వేలాది ఎకరాలలో నారుమళ్లు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేయడంతో వరద నీరు వెళ్లే ఐదు తూములు పూడిపోవడంతో వరద నీరు పంట పొలాల్లోకి వెళ్లి పైర్లను ముంచేశాయి. వరద నీరు పోయేందుకు అధికారులు చర్యలు తీసుకుంటే పొలాల్లోకి నీరు చేరదని రైతులు తెలుపుతున్నారు. అలాగే మండలంలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు జలమయమై రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మండలంలోని చెన్నాయపాళెం, బట్లదిన్నె గ్రామాలలో వర్షపు నీరు ఇళ్ళలోకి చేరడంతో ఇళ్ళలోని ధాన్యం, వస్తువులు నీట మునిగిపోయాయి.మన్నంగిదిన్నె వద్ద వాగు తుమ్మలపెంటకు వెళ్లే రోడ్డుపై ప్రవహిస్తుండటంతో వాహనరాకపోకలు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## పొలాల్లో కొట్టిమేటవులు.. రైతులకు తప్పని తిప్పలు



**గుడ్లూరు, నవంబరు 13, ప్రభాతవార్త** ఐదో నెంబరు జాతీయ రహదారి విస్తీర్ణ పనుల భాగంలో రహదారికి పక్కనే ఉన్న వ్యవసాయ భూములను హైవే వారు కొనుగోలు చేసి పనులను పూర్తి చేసుకున్నారు. మిగతా భూముల కోసం పైనుండి వచ్చే నీటిని రైతులకు ఇబ్బంది లేకుండా క్రింద ప్రాంతానికి వెళ్లే విధంగా వాగులను తయారు చేసి ఇవ్వాలి. రహదారి పనులు పూర్తవడం, ఎక్కడికక్కడే వదిలేసి వెళ్లిపోయారు. దీంతో పై ప్రాంతంలో ఉన్న చెరువులు పూర్తిగా నీటితో నిండి నప్పుడు చెరువులకు ఉన్న అలుగు వాగులు నీటి ప్రవాహంతో పారుతుంటాయి. ఈ ప్రవాహం ఎక్కడికి పోలేని పరిస్థితిలో రహదారికి పక్కనే పొలాల్లో ఆ నీరు పారడం వల్ల ఆ పొలాల్లో విపరీతంగా మట్టి మేటవులు పడుతున్నాయి. దీనిపైన అధికారులకు గాని, ప్రజాప్రతినిధులకు గాని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేదని ఆ పొలాల రైతులు వాపోతున్నారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండటం, ఆ పొలాల్లో ఉన్న నారుమడులు కూడా కొట్టుకుపోవడం రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పై వచ్చే నీటిని రైతులకు ఇబ్బంది లేకుండా క్రింద ప్రాంతానికి వెళ్లే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం






















## నేటి నుండి గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం



**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలో గ్రంధాలయ వారోత్స వాలను సోమవారం నుండి ప్రారంభమౌతాయని మండల విద్యా శాఖాధికారి ఎం దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు శనివారం వరకు జరిగే ఈ వారోత్స వాలలో ప్రతి రోజు పిల్లలకు గ్రంధాలయాల ఆవశ్యకత వ్యాసరచన ,వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులందరు ఈ కార్యక్రమం పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. అలాగే జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్ మాట్లాడుతు స్వాతంత్రద్యోమంలో గ్రంధాలయాల పాత్ర, వావిలాల, దుగ్గిరాల పోషించిన పాత్ర, మహిళా సాధికారత, భారతదేశ అబివృద్ధి పథంలో ఇందిరాగాంధీ నిర్వహించిన పాత్ర గురించి పిల్లలకు వివరించాలని పేర్కొన్నారు. శనివారం జరిగే ముగింపు ఉత్స వాలలో పిల్లలకు బహుమతులు అందజేసి గ్రంధాలయ వారోత్స వాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యాకమీటి చైర్మన్, విద్యాకమీటి సభ్యులు సమాజభాగస్వామ్యంతో జయ ప్రదం చేయాలని తెలిపారు. సోమవారం నాడు గ్రంధాలయ వారోత్స వాల ప్రారంభ కార్యక్రమాన్ని రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బోగోలులో కుండపోత వర్షం



**బిట్రగుంట, నవంబరు 13 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో ఆదివారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కుండపోతగా భారీ వర్షం కురిసింది. దీంతో పలు పల్లపు ప్రాంతాలన్ని జలమయమైనాయి. చెరువులు, వాగులు పొంగిపొర్లిపోతున్నాయి. మండలంలోని గొలుసు కట్ట చెరువులు బోగోలు, జక్కేపల్లిగూడూరు, నాగులవరం, అక్కరాజువారికండ్రిక చెరువులు ప్రమాదకర స్థితిలో పొంగిపోతున్నాయి. విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణమంతా వర్షపు నీటితో నిండిపోయింది. ఇదిలావుండగా భారీ వర్షాల నేపధ్యంలో అధికార యంత్రాంమంతా అప్రమత్తంగా వుండి ముంద స్తు చర్యలు తీసుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.

## బురదమయమైన గుడినరవ రోడ్డు



**ఉదయగిరి నవంబర్ 13 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని తిరుమాలపురం గ్రామ పంచాయితీ పరిధిలోని గుడినరవ గ్రామంలోనికి వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి అద్వాన్నంగా మారిపోయింది. ఈ మధ్య వర్షాలకు రోడ్డు మొత్తం జలమయమై వాగును తలపిస్తున్నది గ్రామంలోని ప్రజలు గ్రామాలోనికి వెళ్లాలన్న ,గ్రామం నుండి బయటకు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ మద్యకాలంలో ఒ గర్బిణి స్త్రీని వైద యశాలకు తరలించడానికి 108 గ్రామంలోని రాలేని పరిస్థి తి ఏర్పడింది. అంతేకాకుండా విద్యార్దులు స్కూ ల్‌కి వెళ్లాలన్నా ఈ గ్రామంలోనికి దారి ఒకటే కావడం వలన పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. 2020లో 40 లక్షల రూపాయాల నిధులతో రోడ్డు మంజూరు అయినా తూతూ మంత్రంగా రహదారి పనులు మొదలు పెట్టి మద్యలో ఆపివేయడం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు చేపట్టి గుడినరవ గ్రామంలోనికి వెళ్లే రహదారి విషయమై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈరోడ్డు విషయమై మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతు నాయకులు, అధికారులు స్పందించి ఈరోడ్డు బాగు చేయించాలని కోరారు.

## ధ్యానంతో సర్వ రోగాలను నివారించవచ్చు



**చేజర్ల, నవంబర్13, ప్రభాతవార్త:** ప్రతిరోజు ధ్యానం చేయడం వలన తలనొప్పి నుంచి కాన్సర్ వరకు అన్ని రకాల వ్యాధులను నివారించవచ్చని ఒంగోలు సీనియర్ పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం చేజర్ల మండలం పుల్లనీళ్ళపల్లిలోని వెంకయ్యస్వామి ఆలయంలో ధ్యానం తరగతులను ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటిరోజు ఆత్మజ్ఞానం గురించి వివరించారు. ఈ ఆత్మజ్ఞానాన్ని పద్యాలు, పాటలు , కథల రూపంలో వివరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో ధ్యానం తరగతులకు హాజరుకావడం సంతోషించదగిన విషయమన్నారు. ధ్యాన తరగతులను సక్రమంగా వివరించిన విజుమూరు వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం మాస్టర్ వెంకటేశ్వర్లును శాలువాలతో సన్మానించారు. ధ్యాన కార్యక్రమానికి హాజరైన భక్తులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడంతోపాటు ప్రసాదాలు పంపిణీ చేశారు. పుల్లనీళ్ళపల్లి వెంకయ్యస్వామి ఆలయ నిర్మాణకర్తలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ఆయన సతీమణి కొమ్మి ప్రమీలమ్మ , కొమ్మి సిద్దులనాయుడు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పైలెట్ ప్రాజెక్టు కింద ఎస్సీ వసతి గృహం ఎంపిక




**కోవూరు, నవంబరు12 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా నాడు-నేడు పథకంరెండో దశ కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. ఎంపిక వసతి గృహాల్లో మరుగుదొడ్లు , విద్యుత్, సాగునీరు, ఫర్నిచర్, రంగులు వేయడం, వంటగది ఆధునీకరణ, ప్రహరీగోడ నిర్మాణం, దోమల నివారణకు ఏర్పాట్లు, క్రీడా సామగ్రి, గ్రంథాలయాల పుస్తకాలను సమకూర్చాల్సిన పరిస్థితి ఉంది. ఇందుకోసం జిల్లాలో తొలుత మోడల్ వసతి గృహంగా కోవూరులోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఇటీవల జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు దీనిని ఎంపిక చేశారు. దీనికి సంబంధించి సంబంధిత ఏజెన్సీలు తనిఖీ చేసి మౌలిక వసతుల కల్పనకు అయ్యే ఖర్చుల అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపాల్సి ఉంది. జిల్లాలోనే మోడల్ కింద కోవూరు వసతి గృహాన్ని ఎంపిక చేయడం పట్ల కోవూరు ఏఎస్‌డబ్ల్యూ మనోజ్, సంక్షేమాధికారి వెంకట్రావులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉదయగిరి పట్టణ సమస్యలను పరిష్కరించాలి



**ఉదయగిరి నవంబర్ 13 ప్రభాతవార్త:** ఉదయగిరి పట్టణంలో నెలకున్న సమస్యలను సంబంధిత అధికారులు ,ప్రజాప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పర్‌దిన్ భాషా కోరారు. చినుకుపడితే ఉప్పొంగి ప్రవహించే మురికి నీటిని అరికట్టేందుకు ప్రధాన రహదారుల వెంబడి సైడు కాలువలు ఏర్పాటు చేయాలని అన్నారు. మూగ జీవాల త్రాగునీటికి దుర్గంధం వెదజలుతున్న ఉదయగిరి ట్యాంకు బండ్ ఆనకట్టలోని గుర్రపుడెక్కను తొలగించి పొంచి వున్న వ్యాధులు, విషజ్వరాలను అరికట్టాలని అన్నారు. నాలుగురోజులకొకసారి వచ్చే పంచాయితీ నీటిని రోజుమార్చి రోజు పట్టణ ప్రజలకు వాడుకునే విధంగా పెద్ద చెరువులోని నీటిని పైపుల ద్వారా నూతన ట్యాంకు నిర్మించి సరఫరా చేయాలని అన్నారు. ప్రారంభానికి సిద్దంగా ఉన్న పలు ప్రాంతాలలోని సుజల వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించాలని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పై సమస్యలపై చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈకార య్రక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరావు, మహిళా ఐద్వానాయకురాలు కామాక్షమ్మ, స్దానిక నాయకులు తిమ్మయ్య, రంతుజాని, తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న కాలనీల వద్ద జనసేన నిరసన



**బిట్రగుంట, నవంబరు 13 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని జగనన్న కాలనీల వద్ద జనసేన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. జగనన్న కాలనీల పేరుతో అధికార వైసిపి పార్టీ భారీ అవినీతికి పాల్పడిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ అవినీతిని ఎండకట్టేందుకు బహిరంగంగా ప్రజలకు వివరిస్తామని హెచ్చరించారు. మండలంలో ఏ ఒక్క చోట కూడా లేఅవుట్లలో పక్కా గృహాల నిర్మాణం నేటికీ పూర్తి కాలేదని దీనిపై ప్రభుత్వ యంత్రాంగం సరైన వసతులు కల్పించకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొనిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, మండల కన్వీనర్ నూరుద్దీన్, నేతలు తిరుమలశెట్టి సుధాకర్, వెంకటేష్. హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన కావలి వైకుంతపురం...వర్షపు నీటితో ఇళ్లు !



**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త:** రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాలకు కావలి పట్టణంలోని వైకుంతపురం నీటిలో మునిగింది. దాదాపు వంద ఇళ్ళలోకి వర్షపు నీరు ముంచెత్తింది. వైకుంతపురంలోని ప్రజలు ఈ వర్షానికి ముద్దయ్యారు. ఇళ్ళలోని సామాన్లు అన్ని నీటిపై తేలాడుతున్నాయి. వైకుంతపురంలోని అన్నపుగుంట మురికి నీరు, వర్షపు నీరు ఆ ప్రాంతాల్లోని రోడ్లు, ఇళ్లు ముంచెత్తాయి. ఏ నిమిషంలో ఏ విషపు సర్పాల బారిన పడతామోనన్న భయంతో ప్రాణాల్ని అరచేతుల్లో పెట్టుకొని బ్రతుకుతున్నారు. భారీ వర్షాలకు ఈ ప్రాంతం నీట మునుగుతుందని తెలిసినా అధికార యంత్రాంగాలు స్పందించకపోవడం, ముంపు నుంచి ప్రజల్ని శాశ్వితంగా రక్షించాలన్న ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు శాపనార్ధాలు పెడుతున్నారు. నడుము లోతులో వర్షపు నీరు నిలిచిపోవడంతో రోడ్డో, గుంటో, మురికి కాలువో తెలియక వైకుంతపురం



ప్రాంత ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఇళ్ళలో నుంచి ప్రజలు వీధుల్లోకి రాలేక దిగ్బంధనానికి గురయ్యారు. తిండి తిప్పలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల రైల్వే ట్రాక్ ఆధునీకరించడంతో వర్షపు నీరు అవాంతరాలు ఏర్పడటంతో నీరంతా వైకుంతపురం మీదకి పరుగులు తీసింది. చిన్న బిడ్డల రోదనలతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోతుంది. వృద్దులు తట్టుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు వెంటనే స్పందించి వర్షపు వరద నీటిలో చిక్కుకోకుండా కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు. మరో రెండు రోజులు ఇలాగే వర్షాలు పడితే తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. తుమ్మలపెంట రోడ్డు నీటి మయం. కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డు చెరువుల్లా తలపిస్తోంది. భారీగా ఈ రోడ్డు గుంతలమయం కావడంతో ప్రజల అవస్థలు వర్ణణాతీతంగా మారాయి. ఈ రోడ్డులోని ఉత్తర, దక్షిణ కాలువలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకోవడంతో వరద నీరు పారుదలకు అవరోదం కల్గింది. ఫలితంగా శివాలయం రోడ్డు, తుమ్మలపెంట రోడ్డు జలమయమైంది. కావలి పట్టణంలోని మురికినీరు, వర్షపు నీరు, పంట కాలువ నీరు తుమ్మలపెంట రోడ్డుకు ఇరువైపుల వున్న పెద్ద కాలువల గుండా వెళ్లేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో తుమ్మలపెంట రోడ్డు కాలువలు ఆక్రమణలకు గురికావడంతో తీర ప్రాంత ప్రజల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులుగా మారాయి. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల వత్తిడులకు తలొగ్గి ఈ కాలువలు పూర్తి స్థాయిలో పునఃనిర్మాణం చేపట్టకపోవడం పట్ల ప్రజలు దుయ్యబడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తుమ్మలపెంట రోడ్డు, వైకుంతపురం ప్రాంతాలు ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## జగనన్న కాలనీలో జనసేన నిరసనలు



**కోవూరు, నవంబరు12 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో పేదలకు నిర్మిస్తున్న ఇళ్లు పూర్తిగా అవినీతిమయంలో ఉన్నాయని కోవూరు మండల జనసేన అధ్యక్షులు అల్తాఫ్ తెలిపారు. జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లు పేరుతో జనసేన నిర్వమిస్తున్న డిజిటల్ క్యాంపెయిన్‌లో భాగంగా ఆదివారం గుమ్మలదిబ్బలోని పలు ప్రాంతాల్లో జనసేన నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు నిర్మిస్తున్న ఇళ్ల నాసిరకంగా ఉన్నాయని, వీటిని జిల్లా అధికారులు ఆకస్మికంగా పరిశీలన చేపట్టాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, నేతలు మహేష్, హర్ష, పవన్‌కుమార్, ప్రదీప్, తన్మయ్, సతీష్‌కుమార్, రఘు, వాసు, మాబాషా, సాయికృష్ణలు ఉన్నారు.

## విస్తారంగా వర్షాలు నిండుకుండలా చెరువులు



**జలదంకి, నవంబర్13, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గతరెండు రోజులనుంచి జలదంకి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాత్రి, పగలు విరామంలేకుండా జల్లులు పడుతూనే వున్నాయి..ఎడతెరిపిలేని వానలవల్ల జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. ఇదేమి వాతా వరణంరా బాబూ అంటూ జనం తలలు పట్టుకుంటున్నారు. రాత్రివేళల్లో కుండపోతగావుంది. దీంతో మండలంలోని చెరువులు జలకళతో నిండుకుండాగా మారాయి. వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జలదంకి చిప్పలేరు, 9వమైలువద్ద చీకటివాగు. చామాదల నేరెళ్ళవాగులతోపాటు గట్టుపల్లి, తమ్మసముద్రం మార్గంలో ఊళ్ళవాగు, గట్టుపల్లి పంచాయతీపరిధిలోని కర్కోలుపాళెం వెళ్ళేమార్గంలోని రెండువాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీనివల్ల కర్కోలుపాళెం గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక పొలాలలో ఎక్కడచూసినా నీరు తాండవమాడుతుంది. కయ్యలలో గట్లపై వర్షపునీరు పొర్లుతున్నాయి. దీంతో పోసిన నారుమడులు ఎక్కడ దెబ్బతింటాయోనని రైతాంగం దిగులు చెందుతున్నారు. ఇంతటితో వరుణుడు శాంతించకపోతే తమకు కష్టాలు తప్పవని వారు బావురుమంటు న్నారు. మొత్తంమీద ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అందరూ కలవరం చెందుతున్నారు.

## వర్షాలకు అప్రమత్తంగా వుండిండి...ఎం.పి.పి గోచిపాతల

**జలదంకి, నవంబర్13, ప్రభాతవార్త:** మండలంలో కురుస్తున్న విస్తార వర్షాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని మండలాధ్యక్షుడు గోచిపాతల. వెంకటరమణయ్య సూచించాడు. ఆదివారం జలదంకిలో ఆయన మాట్లాడుతూ వాగులు వంకలు పొంగుతున్న స్తితిలో ఆయాగ్రామాల లోతట్టు ప్రాంతాల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పించాయతీ కార్యదర్శులు, వి. ఆర్. ఒలు గ్రామాలలోనే వుంటూ పరిస్తితులను ఎప్పటి కప్పుడు అంచనావేయాలని తెలిపారు. పల్లెల్లో టాంటాం వేయించడం వంటివి చేయాలన్నారు. అలాగే విద్యుత్ పరంగా ఎలాంటి అంతరాయం లేకుండా ముఖ్యంగా రాత్రి వేళల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో ఎ. ఇతో మాట్లాడినట్లు ఎం. పి. పి పేర్కొన్నారు. ఒకవేళ ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే చర్యలు తీసుకొని విద్యుత్‌ను పునరుద్దరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఏగ్రామంలోనైనా ఇబ్బందులు ఏర్పడితే అదికారులకు తెలియపరచాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## గిరిజనులకు భోజన పాకెట్లు అందజేత

**జలదంకి, నవంబర్13, ప్రభాతవార్త:** జలదంకి గౌరవరం మేజర్ కాలువ గట్టుపై నివాసముంటున్న చల్లాగిరిజనులకు కావలి హ్యాపీ సేవాసంస్తవారు ఆదివారం బిర్యాని పాకెట్లు అందజేశారు. గత రెండురోజులనుంచి కురుస్తున్న వర్షాలకు ఆకలితో నకనకలాడుతున్న వారి దీనస్తితిని గమనించి ఒకపూట వారి ఆకలిని తీర్చినట్టు సంస్త అధ్యక్షుడు ఘనీభాషా తెలిపాడు కావలి పట్టన పుల్లారెడ్డినగర్‌కు చెందిన ముమ్మడి. పృద్వీకృష్ణ తనకుమారుడు మెదటిపుట్టినరోజు సందర్బంగా దాతగా వ్యవహరించాడని ఆయన తెలిపాడు. ఆకార్యక్రమానికి సంస్త గౌరవసలహాదారు రిటైర్ డిప్యూటీ తహసిల్‌దార్, మరియు సినీనటుడు సిరాజ్‌మొగల్ విచ్చేశాడు. ఆసందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడంలో వున్న ఆనందం మరోకటి వుండదని అన్నారు. ఘనీభాషా సేవలను ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు చేవూరి. ప్రభయ్య, అంచిపాక. హజరత్తయ్య, బంకా. క్రాంతి, సామాజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాశిరకంగా టిడ్కో ఇండ్ల నిర్మాణం



**నెల్లూరు, నవంబరు13 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్దానిక అల్లీపురంలో నూతనంగా నిర్మాణాలు చేపట్టిన టిడ్కో ఇండ్లు పూర్తిగా నాశిరకంగా ఉన్నాయని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన టిడ్కో ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మను క్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు జగనన్న ఇండ్లు-పేదలకు కన్నీళ్లు పేరుతో డిజిటల్ క్యాంపెన్‌ను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులోభాగంగా రెండవరోజు టిడ్కో ఇండ్లను పరిశీలించటం జరిగిందన్నారు. ప్రస్తుతం నిరి మ్మస్తున్న భవనాలు అసంపూర్తిగా వదిలేశారని, గతంలో నిర్మిణంచిన భవనాలు నిర్వహణ లేక బూత్ బంగళాలలను తలపిస్తున్నాయన్నారు. పేదలకోసం నిర్మిస్తున్న ఇండ్లు పూర్తి నాశిరకంగా ఉన్నాయని ఆరోపించారు. అలాగే జగనన్న ఇండ్ల నిర్మాణం కోసం జిల్లాలో సేకరించిన లేఅవుట్‌లు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ఈత కొలనుల్లా దర్శనమిస్తునా న్నయని ఎద్దేవా చేశారు. ముంపునగు గుర్రైయ్యే ప్రాంతాలను వైకాపా నాయకులు అధికారులు కలిసి అధిక ధరలకు కొనుగోలు చేసి పేదలకు ఇచ్చేందుకు కొట్లు ఖర్చు చేశారని, జగనన్న లేఅవుట్‌లో భారీ స్ధాయిలో అవినీతి జరిగిందన్నారు. జనసేన నగర అద్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు జగనన్న లేఅవుట్‌లలో ఇండ్ల నిర్మాణం అవినీతి మయం, నాశిరకంగా ఉన్నాయన్నారు. వైకాపా నాయకులే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి భారీగా పేదలను దోచుకుంటున్నారని ఆరోపించారు. పిలర్లు లేకుండా ఇండ్లు నిర్మించటం విడ్డూరంగా ఉందని దీనిని అధికారులు సమర్ధించటం మంచి పద్దది కాదన్నారు. వెంటనే ఈ ఇండ్లలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఎన్నికల ముందు 60లక్షల ఎకరాల్లో 28లక్షల ఇండ్లను కట్టించి పేదలకు ఇస్తానన్న ముఖ్యమంత్రి ఇచ్చినహామీ ఎమైందని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ముఖ్యమంత్రికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్, జిల్లా కార్యదర్శి ఆలియా, నాయకులు జీవన్, అక్కిశెట్టి శ్రీధర్, రమేష్‌రాజు, అజయ్‌బాబు, పృద్వీ, అలెక్ ,కన్నార్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుపై దాడి - 15 సీసాలు స్వాధీనం వ్యక్తి అరెస్టు



**కోవూరు, నవంబరు12 ప్రభాతవార్త :** కోవూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలోని విడవలూరు అలగానిపాడు గ్రామంలో అనధికారికంగా 15 మద్యం సీసాలు కలిగి ఉన్న వి. పార్థసారధిని అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్సై టి. శ్రీనివాసులు, సిబ్బంది వి. పౌలు, కె. శ్రీనివాసులు ఉన్నారు.

## వర్షంతో క్రీడా ప్రాంగణాలు మునక



**కోవూరు, నవంబరు12 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలోని పలు పాఠశాలల క్రీడా మైదానాలు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయాయి. ఇనమడుగు ఉన్నత పాఠశాల ప్రాంగణమంతా వర్షపు నీటితో నిండిపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలిగించే పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరమే ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణాలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లెవలింగ్ చేయాలని సంబంధిత అధికారులు అంచనా వేసినా అవసరమైన మేర మట్టి దొరక్కపోడంతో ఈ పనులు సాగలేదు. ప్రస్తుతం నాడు-నేడు పథకం కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన క్రీడా మైదానాలను కూడా లెవలింగ్ చేసేలా జిల్లా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విద్యార్థి దశనుండి చదువుకుంటే ఉజ్వల భవిత



ముత్తుకూరు, నవంబర్13, ప్రభాతవార్తః పిల్లలు విద్యార్థి దశనుంచి చదువుకుంటేనే జీవితంలో ఉజ్వలభవిత వుంటుందని అదాని కృష్ణపట్నంపోర్టు సి.ఇ.ఒ జి.జె రావు అన్నారు. ఆదివారం ఆదాని కృష్ణపట్నంపోర్టు ఆద్వ ర్యంలో చిల్డ్రన్స్‌డే ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉద్యోగస్తు లు, కా ర్మికులు, వారికుటుంబసభ్యులతో పాటు వందలమంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలకు డ్రా యింగ్, వ్యాసరచన, వృకృత్యం, మీజిక్‌షో, సింగింగ్, అర్చరితోపాటు వివిద రాకాల ఆటల పోటీలు నిర్వహించా రు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని సి.ఇ.ఒ జి.జె రావు మాట్లాడుతూ పిల్లలను చూస్తూవుంటే నాచిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకువస్తున్నాయన్నారు. మేము కూడా చిన్నతనంలో కష్టపడి ఈస్తాయికి రావడం జరిగిందన్నారు. పిల్లలకు చదువులతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమాన్నరు. నేటి పిల్లలే నేటి బావిభారత పౌరులని అన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో పిల్లలు ముందుకు సాగితే మంచి భవిషత్‌వుంటుందన్నారు. ముందుగా మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పోర్టు సి.ఒ.ఒ సంజయ్‌కొత్త, అదానిపోర్టు అడ్మిన్‌హెడ్ గణేష్‌శర్మ, మనిషదావే, అశోక్‌మిశ్ర, జయలాల్ రామకృష్ణ, రామానంద్‌యాదవ్, హచ్.ఆర్.డి జి.ఎం సి.హచ్ శ్రీనివాస్, పుచ్చలపల్లి. శ్రీనివాసులు, వివిధ విభాగాల హెచ్.ఒ.డిలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెరువులుగా మారిన పంటపొలాలు



కొండాపురం, నవంబర్13, ప్రభాతవార్తః కొండాపురం మండలంలో గతరెండురోజులుగా కురిసిన భారీవర్షాలకు చెరువులు నిండి అలుగులు, వంకలు ఉద్రుతంగా పారుతున్నాయి. దీంతో పంటపొలాలు చెరువులుగా మారా యి. కొమ్మి పంచాయతీలో రైతులు అధికంగా నారుమడులు సాగుచేపట్టారు. కొమ్మి చెరువు అలుగు ఉదృ తంగా పారడంవల్ల నారుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు చెపుతున్నారు. అలాగే మండలంలో అనేక చోట్ల చెరువులు నిండి జలకళలాడుతున్నాయి. సత్యవోలు అగ్రహారం మిడతవాగు ఉదృతంగా ప్రవహి స్తుండడంవల్ల రెండురోజులనుంచి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు కావలికి వెళ్ళాలన్నా, కొండాపురం వెళ్ళాలన్నా కలిగిరిమీదుగా తిరిగి వెళుతున్నారు.

## గ్రంధాలయ వారోత్సవాలకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానం



**కావలి రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త** ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు జరుగు 55వ గ్రంధాలయ వారోత్సవాలకు హాజరుకావాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆదివారం కా వలి వెంగళరావునగర్ శాఖా గ్రంధాలయ అధికారిణి ఎస్.సునీత, కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డిలు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని దుశ్సాలువాతో ఘనంగా సత్కరించారు. తప్పకుండా వస్తానని, గ్రంధాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఎస్.సునీత, మాలకొండారెడ్డిలు మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మ న్ దొంతు శారద, కార్యదర్శి కె.రాజాల సహాయ సహకారాలతో వారోత్సవాలను ద్విగ్విజయంగా జరు పుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, యువత తరచుగా గ్రంధాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన ఇళ్లకు 50 వేల రూపాయలు పరిహారం చెల్లించాలి



**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** కా వలి పట్టణంలోని నార్తు జనతాపేట, వైకుంతపురం మొదటి వీధి, రెండో వీది. లోని ఇళ్లలోకి నీరు ముంచెత్తిందని ఒక్కొ క్క ఇంటికి 20 వేలు నుంచి 50 వేలు వరకు వెంటనే ఆర్థిక సహా యం ప్రభుత్వం అందజేయాలని జనసేన పార్టీ కావలి ని యోజ కవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ డి మాండ్ చేశారు. జనసైనికులతో ఆదివారం ఆయన నార్తు జన తాపేట, వైకుంతపురం, అడవిరా జుపాళెం గిరిజనకాలనీలో పర్యిం చారు. నడుము లోతు నీళ్లలో నడుస్తూ ఆ ప్రాంత ప్రజల్ని పరామర్శించి అప్రమత్తంగా వుండాలని తెలి పా రు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మా ట్లాడారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని సాగునీటి కాలువలు, నీరు పారుదల కాలువలు, నీటి గుంతలు, చెరువులు ఆక్రమణలకు గురి కావడంతో ప్రజలు నీళ్లలో మగ్గుతున్నారని తెలిపారు. అడవిరాజుపాళెం గిరిజన కాలనీలోని 200 పైన కుటుంబాల వారు నీటిలో మునిగివున్నారన్నారు. నడుముపైకి ఈ ప్రాంతంలో నీరు వుండటంతో దారి కనపడక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని వున్న ఈ కాలనీ రోడ్డులో అధికార పార్టీ నాయకులు అక్రమ లేఅవుట్లు వేసి పంట కాలువలను పూడ్చి వేశారన్నారు. ప్రహరి కట్టడంతో నీరు పోయే దారి లేక అడవిరాజుపాళెం గిరిజన కాలనీ ముంపుకు గురైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం వరద నీటిలో చిక్కుకుందన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగాలు వెంటనే స్పందించి నీటి పారుదలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సమ్మన వెంకట సుబ్బయ్య, పొబ్బా సాయివిట్టల్, రిషికేష్, తిరుమలశెట్టి సుధీర్, మస్తాన్, నాగార్జున, కిషోర్, ప్రవీణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వ్యవసాయం పనులు



**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త** రైతాంగం మొదటి కారు పనులకు శ్రీకారం చుట్టారు. విస్తారంగా వర్షాలు కురుస్తుండడం, కాలువలకు నీరు విడుదల చేయడంతో బురదదుక్కులు దున్నకుంటు, నార్లు పోసుకుంటు ముమ్మరంగా వ్యవసాయం పనులు చేస్తున్నారు. దీనికి తోడు వర్షాలు కూడా రైతులకు మేలు చేశాయని చెప్పవచ్చు. కూలీలకు కూడా చేతి నిండా పనిదొరికిందని చెప్పవచ్చు. ఇతర ప్రాంతాల నుండి కూలీలు మండలంలోకి వస్తున్నారు.

## ఘనంగా మందాడి సంతాపసభ



**మర్రిపాడు, నవంబర్13, ప్రభాతవార్త:** మండలంలోని కేతిగుంట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మందాడి నర్శింహులు నాయుడు సంతాపసభను ఆదివారం మండలంలోని యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇటీవల కేతిగుంట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మందాడి నర్శింహులు నాయుడు ఆకస్మికంగా మృతిచెందాడు. ఆయన మృతి కుటుంబ సభ్యులను మండల వాసులను, తోటి ఉపాధ్యాయులను తీవ్ర విషాదంలో ముంచింది. ఆయన మృతితో శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు , మండల రాజకీయ ప్రనముఖులు నర్శింహులు నాయుడుకి సంతాపం తెలుపుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్శింహులునాయుడు భార్య పద్మావతికి, కుమారుడు ధృవను పలుకరించి ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.వి.శేషు, జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్, పలువురు ప్రముఖులు మాట్లాడుతూ నర్శింహులు నాయుడు ఆకస్మిక మృతి గ్రామ ప్రజలకు వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని భగవంతుడు వారి కుటుం సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని దేవుడిని ప్రార్ధించారు. అనంతరం నర్శింహులు నాయుడు జ్ఞాపకార్ధం నెల్లూరు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 50మంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ సభ్యులు సుబ్బరాయుడు, సుధాకర్, నాయబ్, ఇస్మాయిల్, తాతిరెడ్డి, వీరారెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, శాఖమూరి నారా యణ, గంగవరపు శ్రీధర్‌నాయుడు, గంగినేని శ్రీను, వాసునాయుడు(డికె) జిల్లా రైతులు సంఘం అధ్యక్షులు మూలి వంఎగయ్య, సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహమతుల్లా, సిపిఐ మండల రైతు సంఘం అధ్యక్షుడు గంగినేని నారాయణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, నర్శింహులునాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మరలా మన ప్రభుత్వమే రావాలి



**కలిగిరి, నవంబర్13, ప్రభాతవార్త;** అబివృద్ది అంటే ఏమిటో చేసి చూపించిన మనముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా గెలిపించుకొని మరలా మన ప్రభుత్వాన్నే తెచ్చుకోవాలని ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ఆదివారం కలిగిరి మండలంలోని పోలంపాడు సచివాలయం పరిదిలో రావులకొల్లు, ఏపినాపి, వీరారెడ్డి పాళెం గ్రామాల్లో యంఎల్‌ఏ పర్యటించారు. ఈసందర్బంగా గ్రామాలకు వెళ్లిన యంఎల్‌ఏకు ప్రజలనుండి ఘన స్వాగతం లబించింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో యంఎల్‌ఏ మాట్లాడుతూ గతంలోపాలించిన ప్రభుత్వాలు మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని జగన్ ప్రభుత్వం మాత్రం చెప్పిన హీమీలనే కాకుండా చెప్పనివిచూడా చేస్తూ గడచిన మూడున్నర సంవత్సరాలల్లో ప్రజలమనస్సుల్లో చెరగని ముద్ర వేయిం చుకున్నారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరలా గెలిపించుకోవల్సిన ఆవశ్యకథ ఎంతైనా ఉంద న్నారు. ప్రజలకు మంచి చేసే మన ప్రభుత్వం పదికాలాలపాటు ఉండాలని ప్రతిఒక్కరూ జగన్‌ని దీవిం చాలన్నారు. తమ గ్రామానికి వచ్చిన మేకపాటికి గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు కావాలని ప్రజలు కోరడంతో అదికారులతో త్వరగా సమస్యల్ని తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరె డ్డి, మండల పార్టీ అద్యక్షులు కాటం రవీంద్రారెడ్డి, కుడుముల దిన్నిపాడు సింగిల్ విండో అధ్యక్షులుశ్రీని వాసులరెడ్డి, శిద్దనకొండూరు సింగిల్ విండో అద్యక్షులు దగుమాటి ఆదిశేషారెడ్డి, నాయకులు పూసాల అక్కపనాయుడు ,యండిఓ కళాదర్‌రావు, తాసిల్దారు క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, నవంబరు12 ప్రభాతవార్త** : వృద్ధాశ్రమంలో జీవన యానం సాగిస్తున్న వృద్దులకు ఆశ్రమ నిర్వాహకులు మరింత మెరుగైన సేవలు అందించాలని లోక్ అదాలత్ సభ్యులు న్యా యవాది రాంబాబు తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిది లోని రామన్నపాలెం శ్రమజీవి వృద్ధాశ్రమంలో ఆదివారం న్యా యవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు వృద్దులను సంబంధిత కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో చేర్చకుండా ఇంటి దగ్గరే సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలోఓల్డేజ్ హోమ్ ఉపాధ్యక్షులు సుమన్, తదితరులు ఉన్నారు.

## శ్రీసాయిధర్మక్షేత్రంలో శాస్త్రోక్తంగా సత్సంగం



**నెల్లూరురూరల్, నవంబరు13 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని నవతాకులతోటలు స్థానిక మైపాడు రహదారి వద్ద ఉన్న శ్రీసాయిధర్మక్షేత్రంలో ఆదివారం మహా సత్సంగ కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. ఉదయం తొ మ్మిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకూ నిర్విరామంగా అకుంఠిత దీక్షతో ఈకార్యక్రమం నిర్వ హించారు. శ్రీసాయి ధర్మక్షేత్రం నిర్వాహకులు వెలశిరి సాయి కుమార్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయినాధుని ప్రభోధాలు, వైభవంపై ఈసత్సంగ కార్యక్రమం జరిగింది. శిరిడి నుండి విచ్చేసిన ఆనాటి సాయి భక్తురాలు కుంటముక్కల నిర్మలాదేవి సాయి సేవనం అన్న అంశంపై భక్తులకు ప్రభోధించారు. శ్రీశైలం నుండి విచ్చేసిన సాయిదాస్ సాయి సాక్షాత్తు భగత్వస్వరూపమని ఉద్ఘాటించారు. గుంటూరుకు చెందిన లోకా వెంకట సుబ్రహ్మణ్యంరెడ్డి జీవన విధానంలో సాయి ధ్యాన మార్గం అన్న అంశంపై సుదీర్ఘ సత్సంగం చేశారు. రాజమండ్రి నుండి విచ్చేసిన కొంతం యుగంధర్‌వర్మ బాబా అనుగ్రహం సులభంగా పొందడం అన్న అంశాన్ని వివరించారు. భక్తికి జ్ఞానం తోడైతే భగవంతుని సంపూర్ణ అనుగ్రహం పొందవచ్చని నిర్వాహకులు వెలశిరి సాయి కుమార్ వివరించారు. అందుకు సత్సంగ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. ఈసందర్భంగా భక్తులకు భారీగా అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులు అసంఖ్యాకంగా ఈసత్సంగ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు.

## ఉదృతంగా ప్రవహిస్తున్న మన్నేరు



**ఉలవపాడు, నవంబరు 13, ప్రభాతవార్త** అల్పపీడనం ప్రభా వంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని మన్నేరు ఉదృతంగా ప్రవహిస్తుంది. మన్నేటికోట ఆత్మకూరు మ ధ్యలో మన్నేటిపై నిర్మించిన కల్వర్టు పై నుండి ఉదృతంగా నీరు ప్రవహిస్తుండటంతో మన్నేటికోట ఆత్మకూరు మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కందుకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉలవ పాడు పోలీసు సిబ్బందితో కలసి ఈ కల్వర్టును సందర్శించారు. వరద ఉదృతి ప్రమాదకరంగా ఉన్నందున ఎటువంటి ప్రమా దాలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా కల్వర్టు వద్ద పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా కురు స్తున్న వర్షాల ప్రభావంతో మండలంలోని చెరువులలో జలకళ సంతరించుకుంది.

## దీపాల వెలుగులో శివాలయం



**కోవూరు, నవంబరు12 ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీకామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలం కరించారు. ఆదివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, ఆలయ కార్య నిర్వాహణ అధికారి దర్గయ్య, పి. సంపూర్ణమ్మ, భక్తులు ఉన్నారు.

## చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీయాలి




**నెల్లూరు టౌన్, నవంబరు 13, ప్రభాతవార్త:** చిన్నారుల్లో సహజంగానే ఎంతో ప్రతిభాపాటవాలు దాగుం టాయని, వారిలోని సృజనాత్మక శక్తిని వెలికితీసి ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో బాగా రాణిస్తారని, తల్లిదం డ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారికి బంగారు భవితను అందించాలని టిటిడి ఉత్తర భారతదేశ ఆలయాల సలహా కమిటీ చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాల సందర్భంగా ఆదివారం నెల్లూరుకు చెందిన ఇంటర్ విద్యార్థినీ ఉజ్వల ఖ్యాతి చిత్రకళా ప్రతిభను అభినందిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అవార్డులు బహు కరించారు. ఈ సందర్భంగా నెల్లూరు టౌన్ హాలులో జరిగిన అభినందన వేడుకలో ఆమె మాట్లాడుతూ ఉజ్వల ఖ్యాతి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రఖ్యాతమైన అవార్డులను సాధించడం పట్ల సంతో షం వ్యక్తం చేస్తూ ఆ విద్యార్థినీని అభినందించారు. మాడరన్ స్కూల్ అధినేత వాకాటి విజయకుమార్‌రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులను, జాతీయ నాయకులను 75 మందిని ఎంపిక చేసుకుని వారి చిత్రాలను నెమలీకలపై అత్యద్భుతంగా చిత్రించి ఉజ్వల ఖ్యాతి చిత్ర కళారంగానికే ఖ్యాతి తెచ్చిందని ఆయన కొనియాడారు. ఉజ్వల ఖ్యాతి తల్లిదండ్రులు నెల్లూరు విద్యుత్ శాఖలో డిఈఈగా పని చేస్తున్న ఎన్.సునీల్‌కుమార్, పోస్టల్ శాఖలో పని చేస్తున్న చెంచులక్ష్మీ ఆ బాలికను అటు చదువులోనూ ఇటు చిత్ర కళారంగంలోనూ ప్రోత్సహించడం, అందుకు తగ్గట్టుగా ఉజ్వల ఖ్యాతి తనకిష్టమైన చిత్ర కళలో ఎంతో కష్టసాధ్యమైన రీతిలో నెమలీకలపై రావి ఆకులపై దేశ నాయకుల చిత్రాలను చిత్రస్తూ అద్భుతాలు సృష్టించడం నెల్లూరు సీమకే గర్వకారణమని ఆయన కొనియాడారు. స్థానిక కళాదీప్తి రోటరీక్లబ్ నెల్లూరు శక్తి సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి వివేక్ ఆర్.నాయర్ పాల్గొని ఉజ్వల ఖ్యాతికి అవార్డులను బహుకరించి అభినందించారు. ఉజ్వల ఖ్యాతి తమ స్కూల్ విద్యార్థినీ కావడం తమకెంతో సంతోషంగా ఉందని, ఆ విద్యార్థినీ మరెన్నో ప్రపంచ స్థాయి అవార్డులను అందుకోవాలని నెల్లూరు సమీపంలోని కనుపర్తివాడు వద్దనున్న ఇధాకా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుమ్మమూరు రవి ఆకాంక్షించారు. గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీజీ స్టడీస్ డైరెక్టర్ ఎన్.విజయరామిరెడ్డి, స్కాలర్స్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ పి.పద్మజారెడ్డి, నేషనల్ హైవేస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.అనిల్‌కుమార్‌రెడ్డి, టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశ్రాంత కోఆర్డినేటర్ మల్లెల శ్రీహరి, ప్రముఖ కవి లాయర్ వారపత్రిక సబ్ ఎడిటర్ మద్దూరు శ్రీనివాసులు తదిత రులు పాల్గొని ఉజ్వల ఖ్యాతి చిత్ర కళారంగంలో మరింతగా కృషి చేసి అద్వితీయ ఖ్యాతిని పొందాలని ఆశీర్వదించారు. రోటరీక్లబ్ నెల్లూరు శక్తి ప్రెసిడెంట్ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించగా కళాదీప్తి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ అధినేత ఇ.కె.సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కళాదీప్తి చిన్నారుల నృత్యాలు, శ్రీ వెంకటేశ్వర మహిళా కోలాట భజన మండలి వారి కోలాటాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు, నా ట్య కళాభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నృత్య కళాకారులందరికీ నిర్వాహకులు జ్ఞాపికలు బహుకరించారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, నవంబరు13 ప్రభాతవార్త-విద్య** రా ష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆది వారం తిరుపతిలో వైకాపా తూర్పురాయలసీమ టీచ ర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మ ర్యాధపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అ మలు చేయ్యాల్సిన వ్యూహాలు, ఓటర్ల నమోదు, విద్యారంగంలో అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమ స్యలను వారిటి పరిష క్రించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్సీ ఎన్ని కల్లో విజయం తప ్ఎక తమపార్టీకే దకు క్తుందన్నారు. ఉద్యోగులు, టీచర్స్, మద్దతు తమకే ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషిచేస్తామని తెలిపారు. అనంతరం మంత్రిని ఆయన శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు.

## టిడిపి నేతల ఆశీర్వాదం తీసుకున్న దినేష్‌రెడ్డి



**విడవలూరు నవంబర్ 13 ప్రభాతవార్త** కోవూరు నియోజవకర్గం టిడిపి ఇన్‌చార్జిగా బాద్యతలు స్వీకరించిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదివారం టిడిపి నేతలను కలిసి వారి ఆశీ ర్వాదం తీసుకున్నారు. విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయితీ, పాటూరు గ్రా మం, లక్ష్మీపురం, వెంకట నారాయణపురం , బుసగాడి పాళెం, చంద్రశేఖరపురం, రామ చంద్రాపురం గిరిజన కాలనీ, ప్రశాంతగిరి, ఊ టుకూరు, పెద్దపాళెం గ్రామాలలోని నాయకు లను కార్యకర్తలను కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడ్ని సిఎంగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కోరారు. నాయకులు కూడా దానికి హర్షం వ్యక్తం చేశారు. అదే క్రమంలో బుసగాడిపాలెం నుండి కొందూరు జేజి వైకాపా నుండి టిడిపిలో చేరారు. ఆయనకు పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, క్లస్టర్ ఇన్‌చార్జి మాటూరు శ్రీనివాసులురెడ్డి, జిల్లా మత్యకార సంఘం ఉపాధ్యాక్షులు ఆవుల రవీంద్ర, నియోజకవర్గం మత్యకారుల సంఘం అద్యక్షులు రవిచంద్ర, మండల ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఆవుల రామచంద్రయ్య, చి న్నిబాబు, సత్యంరె డ్డి, ఇమామ్‌భాషా, తదితరులు పాలొ న్నారు.

